## తప్పకుండ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

- ప్రతీ రైతుకుఫార్మర్ రిజిస్ట్రేషన్ అవసరం




**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)** బజార్ హత్నూర్ మండల పరిధిలోని రైతు వేదిక పిప్రి నందు రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చెయ్యడం జరిగింది. పట్టా పాసుబుక్ గల ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఆధార్ తరహాలోనే ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే పదకొండు అంకెల రైతు ఐడి ఇవ్వబడును వ్యవసాయానికి సంబంధించిన సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే ప్రతి స్కీం,పీఎం కిసాన్,క్రాప్ ఇన్సూరెన్సు తదితర స్కీంలకు ఇది ప్రామాణికంగా తీసుకోబడుతుంది ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పట్టాదార్ పాసుబుక్ మరియు ఆధార్ కార్డు మరియు ఆధార్ కి లింక్ ఉన్న మొబైల్ సమీప వ్యవసాయ విస్తరణ అధికారి ద్వారా రైతువేదికలో ఫార్మర్ రిజిస్ట్రీ ఉచితంగా చేయబడుతుంది లేదా మీసేవ కేంద్రంలో పది హేను రూపాయలు చెల్లించి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ క్రిష్ణపాల్ రైతులు కిరణ్,మడవి లక్ష్మణ్ చంద్రశేఖర్,సోనా బాయి,కోసుబాయి పాల్గొన్నారు

## సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు



**అదిలాబాద్ జిల్లా బ్యూరో (డిడి 9వార్త న్యూస్ )** సోనాల మండల రైతు సోదరులకు తెలియజేయునది ఏమనగా సబ్సిడీపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయి .అవి రోటవేటర్స్ , కల్టివేటర్స్, చేతితో పని చేసే పంపులు ,బ్యాటరీ పంపులు, పవర్ పంపులు ,మేజ్ సెల్లర్స్ మొదలగునవి అందుబాటులో ఉన్నవి. ఇందులో భాగంగా చిన్న సన్న కారు, ఎస్సి, ఎస్టీ ,మహిళా రైతులకి 50 శాతం సబ్సిడీ, మిగతా వారికి 40 శాతం సబ్సిడీ కలదు .ఆసక్తిగల రైతులు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించగలరు .ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రైతు సోదరులు కోరనైనది. దేవా గారుమండల వ్యవసాయ అధికారిసోనాల మండలం

## వంజరి బుతాయి చెరువు నీరు కింద ఆయా కట్టు చివరి రైతులకు అందటం లేదు












**బజార్ హత్నూర్, జనవరి, 31(డిడి9వార్త న్యూస్):-** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని బూతాయి(బి )గ్రామ పంచాయతీ పరిధిలో కొలాంగూడ వద్ద కడెం నది పై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హయాంలో చిన్న నీటిపారుదల శాఖ (ఐ టీ డి ఏ)ల అధ్వర్యంలో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. ఎడమ కాలువ కింద వ్యవసాయం సాగు చేస్తున్న రైతులకు చివరి రైతు వరకు నీరు చేరటం లేదని అప్రాంత రైతులు వాపోతున్నారు. బూతాయి (కే) గ్రామ సమీపము నుంచి వచ్చే మరొక కడెం పాయ వరకు మాత్రమే చేరుతున్నట్లుతెలిపారు. రోడ్డు వరకు రాగానే అక్కడ కొద్దిగా కాలువకు గండి పడినట్లు ఉంది. గండి పడిందా లేక ఆవైపు వ్యవసాయం ఉన్నరైతులు గండి పడేట్లు చేశారా అనేది సందేహాస్పదం. అక్కడ కడెం నదిని దాటి సతీమాహి మందిరం వరకున్నవ్యవసాయ భూములకు సాగు నీరుఅందించాలి.కానీ నీరు అక్కడ వరకు చేరటం లేదు. సిమెంట్తో నిర్మించిన కాలువ పగుళ్ళు తేలి కాలువ నీరు వృధాగా అవుతుంది. కాలువలో కూడా పలుచొట్ల ఇలాంటి అంతరాయంలు ఉన్నశీదున ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న విదంగా పరిస్థితి ఉన్నదని, రబీ రైతులు పడే కష్టాలు తొలగించి ఆదుకోవాలని ప్రభుత్వంనుఆ ఆయకట్టు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే కుడి కాలువ పరిస్థితి కూడా ఇట్లే ఉంది. కొత్త గూడ వరకు ఉన్న కాలువ రైతులందరికి చేరుట లేదు.కరెంటు మీద ఆధార పడి పంటలు పండిస్తున్నప్పటికీ పంటలు సరిగా దిగుబడులు లేక గిట్టుబాటుకావడం లేదు. వర్షాలు ఈ సంవత్సరము అధికంగా పడి నష్టం వచ్చింది. ఆ నష్టం ఇలా పూడ్చుకుందామంటే రబీసాగు బడి సరిగా సాగడం కష్టంగా సాగితే రైతుల అభివృద్ధి ఎలాఅవుతుంది. ఈ చెరువు కింద సాగు సక్రమంగా జరుగుటకు ప్రభుత్వం ఇక్కడ పరిస్థితి అంచనాలు కట్టి తక్షణచర్యలు తీసుకొని నిధులు మంజూరు ఇప్పించి ఆదుకోవాలి.

## హైదరాబాద్‌లో విషాద ఘటన

- రైలు కింద పడి ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ఆత్మహత్య





**హైదరాబాద్, జనవరి, 31(డిడి9వార్త న్యూస్):** చర్లపల్లి -- ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ మధ్య ఈరోజు తెల్లవారుజామున 2:30 గంటల సమయానికి, రైల్వే ట్రాక్‌పై మృతదేహాలను చూసి వాకీటాకీ ద్వారా సమాచారమిచ్చిన గూడ్స్ రైలు లోకోపైలట్ ఘటనా స్థలానికి చేరుకుని మృతులు బోడుప్పల్ ప్రాంతానికి చెందిన పిన్నింటి విజయశాంతి(38), విశాల్ రెడ్డి, చేతన రెడ్డిలుగా గుర్తించిన పోలీసులువిజయశాంతి తన కూతురు చేతన(ఇంటర్ సెకండ్ ఇయర్), కొడుకు విశాల్ రెడ్డి(ఇంటర్ ఫస్ట్ ఇయర్)లతో కలిసి ఉంటుందని, ఆమె భర్త సురేందర్ రెడ్డి నెల్లూరులో ఉంటున్నాడని పోలీసుల నిర్ధారణఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు


## తెలంగాణ ఉద్యమ కారుల అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)**
ఆదిలాబాద్ జిల్లా ఐచ్చోడ మండలం లో తెలంగాణ ఉద్యమకారుల అస్సోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం లో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఆధాక్షులు గుంజల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూతెలంగాణ ఉద్యమకారుల త్యాగాలు వెలకట్టలేనివనీ దశాబ్దాల పోరాటం చేసి ఎంతోమంది ప్రాణత్యాగాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని ముఖ్యంగా 1969 ఉద్యమం, ఆ తర్వాత సాగిన మలిదశ ఉద్యమంలో విద్యార్థులు, నిరుద్యోగులు, కళాకారులు క్రియాశీలకంగా పాల్గొన్నారు. అయితే, రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కొంతమంది ఉద్యమకారులకు సరైన గుర్తింపు, అవకాశాలు దక్కలేదనే ఆవేదనలు వ్యక్తం చేశారు ఇటీవల కాలంలో అనేక సభలు, సమావేశాలు నిర్వహించిన. ప్రభుత్వం ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించి, వారికి తగిన గౌరవం ఇవ్వాలని వారు కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్లు ప్రధానంగా కొన్ని విషయాలపై డిమాండ్ లు చేశారు అమరుల కుటుంబాలకు సరైన గౌరవం, ఆర్థిక సహాయం చేయడం. అలాగే ఉద్యమంలో పాల్గొని కేసులు ఎదుర్కొన్నవారికి న్యాయ సహాయం అందించడం. కొందరికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూడా డిమాండ్ చేస్తున్నారు. వీటితో పాటు, తెలంగాణ కళలు, సంస్కృతికి తగిన ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రభుత్వ పథకాల్లో రహితీ, రెండు వందల గజాల ఇంటి స్థలం ఉద్యమకారులకు భాగస్వామ్యం కల్పించాలని కోరుతున్నారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం లో బొడ్డు శ్రీనివాస్,పాముల మోతిరం, సింగారి రాములు,కిన్నెర్ల ముత్యం, గుంజల రత్నాకర్ రెడ్డి, , రఘు, మహేందర్ లు పాల్గొన్నారు.

## శబరిమత రెండవ వార్షికోత్సవలు



**ఆదిలాబాద్ జిల్లా బోథ్ :( డిడి 9 వార్త న్యూస్ )** బోథ్ మండలంలోని కుచలపూర్ గ్రామంలో శబరిమాత 2వ వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో చేపట్టారు అదేవిదంగా ఉదయం అరగంటలకు గీతా పారాయణం. హారతి. మంత్రపుష్పం. యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం లో భజన బృందాల సభ్యులు భక్తి గీతాలు ఆలపించిన విధానం గ్రామములో వున్నా ప్రజలకు భక్తి శ్రేద్దలతో వున్నాడాలని వారు అన్నారు . పురవీధుల గుండా పల్లకితో పాటు భజన బృందం ఆటపాటలతో నృత్య లతో ఘనంగా నిర్వహించారు శబరి మాత వార్షికోత్సవాన్ని భక్తులు ఎంతో వైభవంగా జరుపుకుంన్నారు ఈ సమయంలో ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంన్నారు.

## జాతర్లలో సీఎం కప్ క్రీడా సంబరం

- గ్రామీణ ప్రతిభకు వేదికగా మినీ స్టేడియం
- గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య...









**బజార్ హత్నూర్, జనవరి, 31(డిడి9వార్త న్యూస్):-**

బజార్హత్నూర్...మండలంలోని జాతర్ల గ్రామంలోని మినీ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ జీపీ, మండల స్థాయి క్రీడా పోటీలను శనివారం గ్రంధాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఘనంగా ప్రారంభించారు. విద్యార్థులు, యువ క్రీడాకారులు సంప్రదాయబద్ధంగా ఘన స్వాగతం పలికిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా గ్రంధాలయ చైర్మన్ నర్సయ్య మాట్లాడుతూ, క్రీడలు యువతలో క్రమశిక్షణను పెంపొందించి జీవితానికి దిశానిర్దేశం చేస్తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించిన వారికే భవిష్యత్తులో గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా గిరిజన విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించుకుని తమ ప్రతిభను వెలికితీయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు సీఎం కప్ వంటి పోటీలు గొప్ప అవకాశమని, ఈ వేదిక ద్వారా జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగవచ్చని నర్సయ్య పేర్కొన్నారు. పోటీల్లో వివిధ గ్రామాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొనడంతో మైదానం ఉత్కంఠభరితంగా మారింది.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీవో మహేందర్ రెడ్డి, ఎంఈవో రాంకిషన్, ఎస్ ఐ సంజయ్, వైద్యధికారి భీమ్ రావు, ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడా నిర్వాహకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఉపాధి హామీ పథకమే రక్ష

- గ్రామీణ పేద ప్రజల జీవనోపాధికి రక్షా

మాట్లాడుతూ వీబీ జి రామ్ జి చట్టంతో సాంకేతిక సమస్యలతో స్వరాజ్యానికి తూట్లు పొడిచే విధంగా ఉన్న వీబీ జి రామ్ జి





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)**
గ్రామీణ పేద ప్రజల జీవనోపాధికి ఉపాధి హామీ పథకమే రక్ష లేకుంటే పట్టణాలకు వలస జీవితాలు మొదలవుతాయి వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు లేనపుడు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమే గ్రామీణ పేదలకు ఉపాధి కల్పిస్తుందని, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డా నరేష్ జాదవ్ అన్నారుమన్రేగా బచావో సంగ్రామ్ఉద్యమం లో భాగంగా ఇచ్చోడ మండలంలోని గెర్జామ్ గ్రామం లో ని ఉపాధి హామీ కూలీలతో డీసీసీ డా నరేష్ జాదవ్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా డా నరేష్ జాదవ్ పాటు పనుల నిర్వహణలో అడ్డంకులు కలిగే అవకాశాలు ఉన్నాయని, సదరు కూలీకి రెండుసార్లు ఫోటో తీయడం, డిజిటల్ మాస్టర్స్ సాధారణ కూలీలకు తమ హాజరు పడ్డదో లేదో తెలిసే అవకాశం లేదని, ఐరిష్ విధానాన్ని, యుక్తదార విధానాన్ని వెనక్కు తీసుకొని పాత పద్ధతిలోనే పనులు నిర్వహించాలని డిమాండ్ చేశారు కొత్త చట్టం ద్వారా కార్మికుల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించే అవకాశాలు ఉన్నాయని, దళితులు గిరిజనులు ఎక్కువ గా నష్ట పోయే అవకాశం ఉంది, గ్రామ పంచాయతీ లు స్థానిక పనుల పై నిర్ణయాధికారాన్ని కోల్పోతయాని గాంధీ జి కలలు కన్న గ్రామ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలనీ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యాదవిది గా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారుఈ కార్యక్రమంలో అయన తో పాటు బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ ,ఇచ్చోడా మార్కెట్ చైర్మన్ కొమురు సత్యవతి– కోటేష్ , జిల్లా సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు అసిఫ్ ఖాన్ ,ఇచ్చోడ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె నారాయణ రెడ్డి , బోథ్ నియోజకవర్గం మైనారిటీ చైర్మన్ ముస్తఫా ,బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ ,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలను ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

- క్రీడల్లో రాణిస్తూ నేను పిఈటీ టీచర్ అయ్యాను.
- శారీరకంగా ఫిట్ ఉండాలంటే క్రీడల్లో పాల్గొనాలి.




**బజార్ హత్నూర్, జనవరి, 31(డిడి9వార్త న్యూస్):-**
సీఎం కప్ పోటీల్లో భాగంగా నెరడిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గ్రామ పంచాయతీ, మండల స్థాయి ఆటల పోటీల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి ప్రారంభించారు.విద్యార్థులు ఘన స్వాగతం స్వీకరించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ.. క్రీడల్లో ఎంత ఉత్సాహంతో పాల్గొంటే అంతా ఎత్తుకు ఏదుగుతారని, తాను సైతం క్రీడల్లో రాణించి పిఈటీ టీచర్గా అయ్యాయనిఅన్నారు. గిరిజన విద్యార్థులు ఎక్కువగా క్రీడల్లో రాణించాలని అన్నారు. గ్రామీణ విద్యార్థులను ప్రోత్సహించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల్లో క్రీడాప్రాంగణాలు ఏర్పాటుచేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ సర్పంచ్ రమణ, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సర్పంచులు శ్రీకాంత్, జ్యోతి, లక్ష్మీ, సుధాకర్, అమృత్, మహేందర్ రెడ్డి, కృష్ణ, విజయ్ లతో పాటు నాయకులు ప్రతాప్, ఫయాజ్, సరిచంద్, అధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖకు విశిష్ట సేవలు.. ముగ్గురు అధికారుల పదవీ విరమణ

- 42 ఏళ్ల సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసుకున్న ఎస్సై జి.రాజు
- వీడ్కోలు పలికిన సీపీ సాయిచైతన్య : జ్ఞాపికలతో ఘనంగా సన్మానం







**నిజామాబాద్ జిల్లా, 31 జనవరి (డీడీ9 వార్త) :**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్లో శనివారం ముగ్గురు అధికారులు సుదీర్ఘ సర్వీసు అనంతరం పదవీ విరమణ చేశారు. పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్సై జి.రాజు, మహిళా పీఎస్ ఏఎస్సై ఎస్. చిన్నన్న, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఆర్ఎస్సై సి. సాయన్నలు పోలీస్ శాఖలో దశాబ్దాల కాలం పాటు అందించిన సేవలను కొనియాడుతూ కమిషనర్ కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య పదవీ విరమణ చేసిన అధికారులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఉండే విపరీతమైన పని ఒత్తిడిని తట్టుకుంటూ, ఎటువంటి రిమార్కు లేకుండా 40 ఏళ్ల వరకు విధులు నిర్వహించి పదవీ విరమణ చేయడం సామాన్యమైన విషయం కాదు. ఇది ఎంతో గర్వించదగ్గ విషయం అని కొనియాడారు. జి.రాజు సుమారు 42 ఏళ్ల సుదీర్ఘ సర్వీసును పూర్తి చేసుకున్నారు. ఎస్.చిన్నన్న 36 ఏళ్ల పాటు పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో సేవలందించారు. సి.సాయన్న ఆర్ఎస్సై 35 ఏళ్ల పాటు ఏఆర్ విభాగంలో తన విధులను సమర్థవంతంగా నిర్వహించారు. పదవీ విరమణ తర్వాత కూడా పోలీస్ శాఖ నుంచి మీకు ఏ అవసరం వచ్చినా అండగా ఉంటామని, కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో గడపాలని సీపీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపర్డెంట్లు శంకర్, శ్రీనివాస్, ఎస్బీ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి, రిజర్వు ఇన్స్పెక్టర్లు సతీష్, తిరుపతి, షకీల్ పాషా మరియు పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసులు మీకోసం

ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటాం
సైబర్ నేరలపట్ల అప్రమత్తం గా ఉండాలి





**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో ( డిడి9 వార్త న్యూస్)**
సైబర్ నేరాల పట్ల అవగాహన సదస్సు కార్యక్రమం బజార్ హతన్నూర్ మండలం పిప్రి గ్రామమలో నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా బోథ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గురుస్వామి, బజార్ హతన్నూర్ ఎస్ ఐ సంజయ్ అవగాహనా సదస్సు నిర్వహించారు వారు మాట్లాడుతూ ముఖ్యంగా ఈమధ్య నకిలీ వెబ్సైట్లు, సోషల్ మీడియాలో వచ్చే లింకుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచిస్తున్నారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్కు డయల్ చేయాలని కూడా తెలియజేశారు. సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ముఖ్యంగా, బలమైన పాస్వర్డ్లను ఉపయోగించడం, వాటిని ఎప్పటికప్పుడు మార్చడం ముఖ్యం. అలాగే, అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఈమెయిళ్ళు, సందేశాల్లోని లింక్లను నమ్మకండి. మీ వ్యక్తిగత మరియు బ్యాంకింగ్ వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ పంచుకోవద్దు. సైబర్ నేరాలకు గురైనట్లు తెలిస్తే, వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలనీ వారు అన్నారు.. వారితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. సర్పంచ్ కృష్ణకాంత్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మురళి మోహన్, మాజీసర్పంచ్,కవిత రాఘన్ రెడ్డి,ఏనుగు లక్ష్మారెడ్డి, అడెల్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు : సీపీ సాయిచైతన్య

- ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆంక్షలు
- బహిరంగ మద్యపానం, డీజేల వినియోగంపై నిషేధం



**నిజామాబాద్ జిల్లా, 31 జనవరి (డీడీ9 వార్త) :**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు ప్రజల భద్రతే లక్ష్యంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య కీలక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు కమిషనరేట్ పరిధిలో కఠిన నిబంధనలు అమలులో ఉంటాయని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇబ్బంది కలిగించేలా జనసమ్మర్థ ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్లు, ప్రభుత్వ భవనాల వద్ద విగ్రహాలను ప్రతిష్టించరాదు. విగ్రహ ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ అనుమతి తప్పనిసరి. శబ్ద కాలుష్యం దృష్ట్యా డీజేల వాడకంపై నిషేధం విధించారు. రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు సౌండ్ సిస్టమ్స్ వాడకూడదు. నివాస, వాణిజ్య ప్రాంతాల్లో 55 డెసిబెల్స్ మించరాదు. 500 మంది కంటే ఎక్కువ మంది పాల్గొనే కార్యక్రమాలకు 72 గంటల ముందే పోలీస్ కమిషనర్ అనుమతి తీసుకోవాలి. చిన్నపాటి సమావేశాలకు సంబంధిత ఏసీపీ అనుమతి ఉండాలి. శాంతిభద్రతల దృష్ట్యా డ్రోన్ల వినియోగంపై ఆంక్షలు ఉంటాయి. వీటిని వాడాలనుకునే వారు పోలీస్ మరియు ఏవియేషన్ అధికారుల నుంచి క్లియరెన్స్ తీసుకోవాలి. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మహిళలకు, పిల్లలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు. రోడ్లపై అసభ్యకర ప్రవర్తనను సహించేది లేదని సీపీ స్పష్టం చేశారు. గల్ఫ్ బాధితులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలి. అనుమానితులకు ఇల్లు అద్దెకు ఇచ్చే ముందు పోలీసులకు సమాచారం ఇవ్వాలి. ఎ సర్టిఫికేట్ ఉన్న సినిమాలకు మైనర్లను అనుమతిస్తే థియేటర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఎస్.హెచ్.ఓలు ఈ ఉత్తర్వులను కచ్చితంగా అమలు చేయాలని సీపీ ఆదేశించారు.

# మద్యం మత్తులో వాహనం తీస్తే.. జైలుకే

- వారం రోజుల్లో 84 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు
- 7.90 లక్షల జరిమానా.. ఐదుగురికి జైలు శిక్ష
- వాహనదారులకు సీపీ సాయిచైతన్య హెచ్చరిక




**నిజామాబాద్ జిల్లా, 31 జనవరి (డీడీ9 వార్త) :**
నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. గత వారం రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య శనివారం వివరాలను వెల్లడించారు. జనవరి 27 నుండి 31 వరకు నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్లతో పాటు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 84 మందిపై కేసులు నమోదు చేశారు. వీరిని సంబంధిత న్యాయస్థానాల్లో హాజరుపరచగా, కోర్టు వీరికి మొత్తం రూ. 7 లక్షల 90 వేల జరిమానా విధించినట్లు సీపీ తెలిపారు. కేసుల తీవ్రతను బట్టి ఐదుగురు వాహనదారులకు కోర్టు వారం రోజుల పాటు జైలు శిక్ష విధించిందని ఆయన పేర్కొన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాణనష్టం నివారించేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదు. ప్రతి వాహనదారుడు తమ వెంట వాహనానికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తప్పనిసరిగా ఉంచుకోవాలి. రోడ్డు నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని సీపీ కోరారు.

# నిజామాబాద్ 40 డివిజన్లకు అభ్యర్థులను ఖరారు చేసిన బీజేపీ అధిష్టానం



**నిజామాబాద్ జిల్లా, 31 జనవరి (డీడీ9 వార్త) :**
నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల బరిలో నిలిచే తమ అభ్యర్థులపై భారతీయ జనతా పార్టీ ఎట్టకేలకు ఒక స్పష్టతకు వచ్చింది. నగరంలోని 60 డివిజన్లలో నామినేషన్ల ప్రక్రియ ముగియడంతో, పార్టీ గెలుపు గుర్రాల వేటను ముమ్మరం చేసింది. ఒక్కో స్థానం నుంచి భారీగా దరఖాస్తులు రావడంతో జిల్లా కోర్ కమిటీ పంపిన నివేదికను రాష్ట్ర ఎన్నికల కమిటీ క్షుణ్ణంగా పరిశీలించింది. సుదీర్ఘ కసరత్తు అనంతరం 40 డివిజన్లకు సంబంధించిన అభ్యర్థుల పేర్లను అధిష్టానం ఖరారు చేసింది. కార్పొరేషన్లో ఈసారి పాగా వేయాలని భావిస్తున్న బీజేపీకి ఆశావహుల తాకిడి తలనొప్పిగా మారింది. మెజారిటీ డివిజన్లలో ముగ్గురు నుండి నలుగురు కీలక నేతలు టికెట్ ఆశించడంతో అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఈ నేపథ్యంలోనే గెలుపు అవకాశాలు మెండుగా ఉన్నవారికే పెద్దపీట వేయాలని నిర్ణయించిన పార్టీ, మొదటి విడతలో 40 మంది పేర్లను ప్రకటించింది. . ముఖ్యమైన డివిజన్లలో అభ్యర్థులను పరిశీలిస్తే.. 1వ డివిజన్ నుంచి కొర్వ గంగాధర్, 2వ డివిజన్ మారంపల్లి మోహన్, 4వ డివిజన్ వీరమాచినేని ప్రమోద్, 5వ డివిజన్ యాదల నరేశ్ బరిలో నిలిచారు. మహిళా అభ్యర్థులకు కూడా గణనీయమైన ప్రాధాన్యత లభించింది. 6వ డివిజన్ నుంచి స్రవంతి రెడ్డి, 9వ డివిజన్ ఇల్లందుల మమత, 17వ డివిజన్ గడ్డం మమత, 22వ డివిజన్ పులగం వైష్ణవి తదితరులు పోటీ చేస్తున్నారు. అలాగే 40వ డివిజన్ నుండి డి.సంజీవ్, 47వ డివిజన్ నుండి దుద్దిళ్ల గిరిబాబులకు అవకాశం దక్కింది. ప్రస్తుతానికి 40 స్థానాలనే ప్రకటించడంతో, మిగిలిన 20 డివిజన్ల అభ్యర్థులపై ఉత్కంఠ నెలకొంది. అక్కడ అసమ్మతి జ్వాలలు తలెత్తకుండా బుజ్జగింపులు చేపట్టిన తర్వాతే తుది జాబితా వెల్లడించే అవకాశం ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

